ఈ క్రింది పాట మా అమ్మగారి ఊరు చల్లపల్లి దసరాలకి కోలాటం ఆడేటప్పుడు జట్టులోని యువకులు పాడిన జానపద రత్నం. మాటలు ఎంత పొందికగా, మాయలేడి విన్యాసాన్ని వివరిస్తున్నాయో చూడండి. అదీ మన జానపద సాహిత్యపు గొప్పతనం.

# రాం భజనా!!

దండకారణ్యంలో రాం భజనా
చుక్కా చుక్కల్లేడి రాం భజనా
సూదీ కొమ్ముల్లేడి రాం భజనా
రాముడొస్తున్నాడు రాం భజనా
బమిడీ కొమ్ముల్లేడి రాం భజనా
బంగారు ఆ లేడి రాం భజనా
మారీచు ఆ లేడి రాం భజనా
మంత్రమ్ములా లేడి రాం భజనా
సీతమ్మోరిని మాయ చేసి రాం భజనా
రాములోరిని దానెంటనంపె రాం భజనా
రాములోరు విల్లు తీసి రాం భజనా
ఒక్క అమ్మ ఇడువగానే రాం భజనా
హా సీతా హా సీతా అనే రాం భజనా
మోసమ్ము చేసెను రాం భజనా



PDF created with pdfFactory trial version www.pdffactory.com